సమష్టిగా పనిచేద్దాం

ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాల అడ్‌హక్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణపతి దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమష్టిగా పనిచేద్దామని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సూచించారు. బుధవారం ఎమ్మెల్యే అధ్యక్షతన ఇరు కమిటీల సభ్యుల సమావేశంలో ఉత్సవాల్లో చేయాల్సిన పనులపై చర్చించారు. చౌరస్తాలో ఉన్న గుండ్రటి సర్కిల్‌ను తొలగించడమేకాక అన్ని రాజకీయ పార్టీల నాయకులతో మాట్లాడి అన్ని రాజకీయ పార్టీల జెండా దిమ్మెలను తొలగింపజేయాలని నిర్ణయించారు. ఈ మేరకు వెంటనే ఎమ్మెల్యే దానం జోనల్ కమిషనర్‌తో మాట్లాడి సర్కిల్‌ను తొలగింపజేయాలని సూచించారు. భక్తులు వచ్చే అన్ని మార్గాల్లో అవసరం మేరకు సీసీ, బీటీ రోడ్లు వేయాలని, రోడ్లపై ఉన్నగుంతలను పూడ్చాలని జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. భక్తులకు మంచినీటి ఏర్పాట్లు, మొబైల్ టాయ్‌లెట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. భక్తులు ఇచ్చే కానుకలను పారదర్శకంగా లెక్కించి సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని నిర్ణయించారు. ఇరు కమిటీల సభ్యులు సమన్వయంతో పనిచేయాలని దానం నాగేందర్ సూచించారు. ఇందులో ఇరు కమిటీల ప్రతనిధులు సందీప్‌రాజ్, రాజ్‌కుమార్, వీణామాధురి, మహేందర్‌బాబు, అశోక్, లక్ష్మణ్ యాదవ్, చంద్రశేఖర్, మహేష్‌యాదవ్, వంశీకృష్ణ, మధుకర్‌యాదవ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ గణేశ్‌మండపం వద్ద ఎమ్మెల్యే దానం నాగేందర్, కమిటీ సభ్యులు

గణపతి వద్ద పోలీసు అధికారులు

ఖైరతాబాద్ గణపతి వద్ద ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసు అధికారులు కొత్తగా నియామకం కావడంతో వారందరూ బుధవారం గణపతి వద్దకు వచ్చారు. ట్రాఫిక్ అదనపు డీసీపీ మాజిద్, ఏసీపీ ఎర్రానాయక్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ తొలిసారిగా గణపతి వద్ద విధులు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వారు ఇక్కడ చేయాల్సిన ట్రాఫిక్ ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ ప్రతినిధులతో చర్చించారు.

శభాష్ శ్యామల



ఏఎస్ఐ వి.శ్యామలను అభినందిస్తున్న నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్

యూసుఫ్‌గూడ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పోలీసు విధులు నిర్వహిస్తూ క్రీడలలో ఉత్సాహంగా పాల్గొనటమే కాకుండా అమెరికా వెళ్లి అక్కడ పతకం సాధించుకుని రావటం చాలా సంతోషంగా ఉందని, శభాష్ శ్యామల అంటూ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. సైఫాబాద్ ట్రాఫిక్ ఏఎస్ఐగా పనిచేస్తున్న శ్యామల గతనెల 12 నుంచి 24వరకు అమెరికాలోని క్లేవ్‌ల్యాడ్‌లో నిర్వహించిన పాన్ అమెరికా మాస్టర్ గేమ్స్‌లో పాల్గొన్నది. షాట్‌పుట్‌లో బ్రాంజిమెడల్ సాధించింది. తిరిగి నగరానికి వచ్చిన వి.శ్యామల బుధవారం సీపీ శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కమిషనర్ విక్రమ్‌సింగ్ మాన్‌ను కలిశారు. దీంతో వారు ఆమెను అభినందించారు. భవిష్యత్‌లో 'నీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తాం. ఇంకా మరిన్ని పథకాలు సాధించాలి' అని ఆకాంక్షించారు. బుల్లెట్ వాహనం సురక్షితంగా నడిపే మహిళగా అవార్డు కూడా శామల పొందారు.



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్న రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

యూసుఫ్‌గూడ, ఆగస్టు 26 (ఆంధ్రజ్యోతి): పేదలఇళ్లలో జరిగే వివాహాలకు ప్రభుత్వం అందించే సహాయం ప్రతి లబ్ధిదారుడికి చేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఖైరతాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో రహ్మత్‌నగర్ డివిజన్‌కు చెందిన 163 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు డిప్యూటీ తహసీల్దార్ రాజేష్‌తో కలిసి ఆయన చెక్కులను అందజేశారు.



విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ శాసనసభ నేత కూనంనేని సాంబశివరావు

ప్రజాస్వామ్య విలువలను పాలకులు తుంగలో తొక్కితే..

ప్రజలు గుణపాఠం చెబుతారు

- విద్యుత్ అమర వీరులకు వామపక్ష నేతల నివాళి

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన పాలకులకు ప్రజలు గుణపాఠం చెబుతున్నారని సీపీఐ శాసనసభ నేత కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఇందుకు నిదర్శనం గత ఎన్నికల్లో ఏపీలో చంద్రబాబునాయుడు, నేడు తెలంగాణలో కేసీఆర్ అని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేస్తుందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఆనాటి పోలీసు కాల్పుల్లో మృతిచెందిన విద్యుత్ అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే అందుకు వ్యతిరేకంగా వామపక్షపార్టీలు, కాంగ్రెస్ పార్టీ నిరసన వ్యక్తం చేసినందుకు గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించిందని ఆయన ఆరోపించారు. విద్యుత్ నిరసనకారులపై నిర్ధాక్షిణ్యంగా కాల్పులు జరుపగా ముగ్గురు అమరులయ్యారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఇకనైనా పాలకులు విద్యుత్ సంస్కరణలను పక్కన పెట్టి విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రపంచ బ్యాంక్ విధానాలకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్కరణలు తీసుకువస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆయన ఆరోపించారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్న ఆయన, అందుకోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఐ ఎంఎల్ మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకటరెడ్డి, గుమ్మడి నర్సయ్య, పీవోడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు సంధ్య, రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నర్సింహా, సీపీఐ నగర కార్యదర్శి ఈటి నర్సింహా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఎంసీపీఐ నాయకులు అనిల్, ఇతర వామపక్ష నేతలు పాల్గొన్నారు.



విద్యుత్ అమరులకు నివాళి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వండి

పంజాగుట్ట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికీ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి, ఉద్యమకారులను పట్టించుకోని కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘం రాష్ట్ర చైర్మన్‌గా ఇనుప ఉపేందర్, అధ్యక్షుడిగా నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం బోయపూర గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది దాసర్ల శ్రీశైలం, కన్వీనర్‌గా ఎండీ రహీం నియమితులయ్యారు. ఉద్యమకారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పిడమర్తి రవి అన్నారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి,బంటు భూమేష్, బొరెల్లి సురేష్,దేవరకొండ నరేష్, గణేష్ మీసాల మహేష్, సిరిమల్లె కిరణ్, తిరుపతయ్య, బుంగ జ్యోతి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

రామనామం జపిస్తే నేరం చేసినట్లా : మాధవీలత

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సంతోష్‌నగర్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న దేవాలయంలో విగ్రహాలు ధ్వంసం చేసిన దానికి నిరసనగా తాము రామనామం జపిస్తేనే నేరం చేసినట్లుగా నాపై కేసు పెట్టారని బీజేపీ నాయకురాలు మాధవీలత ఆవేదన వ్యక్తం చేశారు. యూసుఫ్‌గూడలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హిందువులు శాంతియుతంగా ఉండటం ఎంఐఎం వాళ్లకు ఇష్టం లేదని, దీనికి అంతటికీ కారణం ఫాతిమా కాలేజీ అంశమేనన్నారు. కబ్జాల నుంచి చెరువులను కాపాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డిని బాధపెట్టేందుకే ఎంఐఎం ఈ చర్యలకు పూనుకుందని చెప్పారు. బీఆర్ఎస్‌ను ఏవిధంగా లొంగతీసుకున్నారో, రేవంత్‌ను కూడా లొంగతీసుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎంఐఎం అంటే తాను మాత్రం భయపడే ప్రసక్తి లేదన్నారు. వినాయక చవితి సందర్భంగా ఏవైనా అల్లర్లు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ముస్లిం ప్రజలారా మేల్కొనండి.. వక్ఫ్‌బోర్డు భూములు ఎవరు కబ్జా చేస్తున్నారో చూడడంటూ ముస్లింలకు విజ్ఞప్తి చేశారు.


ఉత్సవ సమితి కన్వీనర్‌గా సురేష్‌గౌడ్

బోరబండ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బోరబండ కన్వీనర్‌గా బి.సురేష్‌గౌడ్ నియమకం అయినట్లు నియోజకవర్గ కన్వీనర్ కృష్ణమోహన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగ బోరబండలో సురేష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు, వాహదారులకు ఇబ్బంది లేకుండా గణపతి మండపాలను నిర్మించాలన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు ప్రాధాన్యం ఇవ్వాలి

4న ఎస్వీకేలో సగరుల రాజకీయ చైతన్య సదస్సు


పంజాగుట్ట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు సగర సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించి సీట్లు కేటాయించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర డిమాండ్ చేశారు.ఈ మేరకు సెప్టెంబర్ 4న బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ సగరుల రాజకీయ చైతన్య సదస్సును నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, ముఖ్య సలహాదారు ఆర్‌బీ ఆంజనేయులు సగర, యాదద్రి సగర భవన నిర్మాణ సంఘం అధ్యక్షులు కేవీ.రాములు సగర తదితరులతో కలిసి సగరుల రాజకీయ చైతన్య సదస్సు పోస్టరును ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక సత్యంసగర, నాయకులు మర్క సురేష్ సగర, రవి సగర, వెంకటస్వామి సగర, మహేందర్ సగర, సూర జయమ్మ సగర, సాయి గణేష్ సగర, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



పోస్టరును ఆవిష్కరిస్తున్న సంఘం అధ్యక్షుడు శేఖర్ సగర, మారుతీ సాగర్, రాములు సగర, సత్యం సగర, తదితరులు

ఉచితంగా శ్రీలలితా విష్ణుసహస్రనామ స్తోత్ర గ్రంథం

రాంనగర్/చిక్కడపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): శ్రీగణపతి మహా నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని ప్రముఖ రచయిత, శ్రీశైలం దేవస్థానం పూర్వ ప్రత్యేక సలహాదారులు పురాణపండ శ్రీనివాస్ రచనా సంకలనం శ్రీలలితా విష్ణుసహస్రనామ స్తోత్ర వైభవ గ్రంథాన్ని జంటనగరాల్లోని సాంస్కృతిక, సాహిత్య, కళా సంస్థలకు, అర్చకులకు, వేదపండితులకు, వేద పాఠశాలలకు ఉచితంగా అందజేయనున్నట్లు శృంగేరీ జ్ఞాన సరస్వతీ ఆలయ అధికారి కళా జనార్దనమూర్తి తెలిపారు. స్తోత్ర విద్యలతో రూపుదిద్దుకున్న శ్రీలలితా విష్ణుసహస్రనామ స్తోత్ర మంగళ గ్రంథాన్ని సెప్టెంబర్ 3, 4వ తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు చిక్కడపల్లి త్యాగరాయ గానసభ, ముషీరాబాద్ గాంధీ ఆస్పత్రి ఎదురుగా ఉన్న జ్ఞాన సరస్వతీ ఆలయంలో పొందవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ పూర్వ ప్రత్యేక సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి, కిమ్స్ ఆస్పత్రి చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య సౌజన్యంతో అందిస్తున్న గ్రంథాన్ని గత వారం హైదరాబాద్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఏపీ విజయవాడలోని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి సన్నిధానంలో ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి ఆవిష్కరించారని ఆయన తెలిపారు. తొలిసారిగా ఇంతటి మహాగ్రంథ వితరణకు పూనుకున్న తమకు ఈ పవిత్ర కార్యక్రమంలో సహకరించిన ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలిపారు.



శ్రీలలితా సహస్రనామ స్తోత్రమ్ విష్ణు సహస్రనామ స్తోత్రమ్

ఆల్ ఇండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎక్సైజ్) నూతన కార్యవర్గం ఎంపిక

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎక్సైజ్) కొత్త కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖలో పనిచేసే 336 మంది ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన కొత్త కార్యవర్గాన్ని అబ్కారీ భవన్‌లో ఎన్నుకున్నారు. ఆల్ ఇండియా ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ తెలంగాణ అధ్యక్షుడిగా రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, ప్రధానకార్యదర్శిగా మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్‌కుమార్, ట్రెజరర్‌గా కె.శ్రీనివాస్, స్టేట్ కోర్డినేటర్‌గా డి.తిరుపతి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ కమిషనర్ మెదక్ జె.హరికిషన్, అడ్వైజర్‌గా జాయింట్ కమిషనర్ (డిస్టలరీస్) సురేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు 9 మంది ఉపాధ్యక్షులు, ఏడుగురు జాయింట్ సెక్రటరీలు, ఆరుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, 16 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎన్నికయ్యారు.



ఆర్.కిషన్ అధ్యక్షుడు



నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి

సీనియర్ జర్నలిస్ట్ బిట్ల దత్తాత్రికి నివాళి

పంజాగుట్ట,ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): జర్నలిజంలో నిజాయితీగా పనిచేసిన జర్నలిస్ట్ దత్తాత్రి అందరికీ ఆదర్శనీయుడని, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమని వక్తలు అన్నారు. గత సంవత్సరం గుండెపోటుతో మృతి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బిట్ల దత్తాత్రి ప్రథమ వర్ధంతి సభ బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన కుటుంబ సభ్యులు, మిత్రుల ఆధ్వర్యంలో జరిగింది. సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దత్తాత్రి చిత్రపటానికి నివాళులర్పించారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ రాష్ట్రఅధ్యక్షుడు విరాహత్ అలీ, సీనియర్ పాత్రికేయులు నరసింహారావు, ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రాజేష్, హెచ్‌యూజే నగరఅధ్యక్షుడు శంకర్, మారుతిసాగర్, చారి, శ్రీనివాస్, వీరారెడ్డి, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



రాజకీయపార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న ఖైరతాబాద్ ఎన్నికల అధికారిణి ప్రశాంతి

యువత కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఖైరతాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ఓటు హక్కు లేని యువత కొత్తగా ఓటరు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. బుధవారం ఖైరతాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఖైరతాబాద్ ఎన్నికల అధికారిణి ప్రశాంతి కొత్త ఓటరు జాబితా తయారీపై వివరణ ఇచ్చారు. కొత్త ఓటర్లు, పేరు, చిరునామా మార్పిడి తదితరాలకు దరఖాస్తులను అక్టోబరు 18వ తేదీ వరకు స్వీకరిస్తామని తెలిపారు. వాటిని పరిశీలించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ అక్టోబర్ 29న వెలువడుతుందని, దానిపై అభ్యంతరాలు వ్యక్తపరిచేందుకు నవంబర్ 28 వరకు గడువు ఇస్తామన్నారు. అనంతరం చివరి ఓటరు జాబితాను 2025 జనవరి 6న వెలువరిస్తామని తెలిపారు.



ప్రశాసన్‌నగర్‌లో ఇంటింటి చెత్త సేకరించే విధానాన్ని పరిశీలిస్తున్న స్మార్ట్ సిటీస్ మిషన్ డైరెక్టర్ సంజయ్ గుప్తాతో అధికారులు

పారిశుధ్య పనులను పరిశీలించిన స్మార్ట్ సిటీస్ ప్రతినిధులు

ఖైరతాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): నగరంలో పారిశుధ్య పనులు జరుగుతున్న విషయమై స్మార్ట్ సిటీస్ మిషన్ ప్రతినిధులు పరిశీలించారు. బుధవారం ఎస్ఎస్ఎం డైరెక్టర్ సంజయ్‌గుప్తా, ప్రతినిధులు ప్రశాసన్‌నగర్‌లో ఇంటింటి నుంచి చెత్త సేకరిస్తున్న విషయాన్ని పరిశీలించారు. అనంతరం జవహర్‌నగర్ డంపింగ్ యార్డును పరిశీలించి అక్కడ జరుగుతున్న స్కానింగ్, చెత్తసేకరణ, నిర్వహణ, డంపింగ్ తదితర విషయాలను పరిశీలించారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్, అర్బన్ ఎఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ సిటీస్‌లో జరుగుతున్న పనుల పరిశీలన అనంతరం మార్కులు, రాంకులు అందించనున్నారు. ఇందులో సర్కిల్ 18 ఉపకమిషనర్ ప్రశాంతి, వైద్యాధికారి డాక్టర్ భార్గవ్ నారాయణ, అధికారులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూలో చేరుతున్న పలు ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించుకుందాం

ఖైరతాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): గడచిన పదేళ్లలో పరిష్కారానికి నోచుకోని ఉపాధ్యాయుల ప్రమోషన్లు, తాము అధికారంలోకి రాగానే పరిష్కరింపజేశామని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. బుధవారం పలు ఉపాధ్యాయ సంఘాల నుంచి దాదాపు 100 మంది టీచర్లు పీఆర్‌టీయూలో చేరారు. వారిని హర్షవర్ధన్‌రెడ్డి స్వాగతించి, అందరం కలిసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరింపజేసుకుందామని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ నాయకులు బాలాజీ, రత్నాకర్‌రావు, ఉమాకర్‌రెడ్డి, పి.సత్యానారాయణ, పృథ్వీరాజ్, వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.

మోదీ ప్రారంభించినా.. వదిలేసి..!

బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రారంభంకాని కల్యాణ మండపం పనులు

అమీర్‌పేట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వెనుకాల ఆధునిక హంగులు, అధునాతన సౌకర్యాలతో నిర్మించనున్న కల్యాణ మండపం పునర్నిర్మాణ పనులు 5 నెలలు కావస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు సాగడం లేదు. మార్చి 7న ప్రధాని నరేంద్రమోదీ జమ్మూకశ్మీర్ నుంచి పర్చువల్‌గా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆలయం వద్ద భారీసెట్టింగ్‌తో ఎల్ఈడీ స్ర్కీన్ ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. ఎంతో ఆర్భాటంగా సమావేశం నిర్వహించిన కిషన్‌రెడ్డి అంతటితో వదిలేశారు. ప్రసాద పథకంలో భాగంగా కేంద్ర టూరిజం విభాగం బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో పురాతన కల్యాణ మండపాన్ని కూలగొట్టి జీప్లస్ 5 అంతస్తులతో ఆధునిక భవనం నిర్మించాలని ఇందుకు రూ.4.40 కోట్లు అవుతుందని అంచనా వేసి భవన నమూనాను తయారు చేశారు. కాగా రాష్ట్ర టూరిజం విభాగం డీపీఆర్‌లు పంపించలేదన్న కుంటిసాకుతో కేంద్ర టూరిజం విభాగం ఈ కల్యాణ మండపం నిర్మాణాన్ని పట్టించుకోవడం లేదు. అయితే కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పట్టింపుతో ఫైళ్లలో కదలిక వచ్చినప్పటికీ నిధులు మంజూరైనా టెండర్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో పనులు పడకేసాయని సంబంధిత అధికారులు అప్పట్లో చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ముగిసినా.. ఇప్పటి వరకు ఈ భవన నిర్మాణం కోసం ఎటువంటి చర్యలూ తీసుకున్న దాఖలాలు మాత్రం కనపడడం లేదు.



శిథిలావస్థకు చేరిన పురాతన కల్యాణమండపం



నూతనంగా నిర్మించనున్న మండపం నమూనా చిత్రం

ప్రణాళిక రూపొందించి 22 నెలలు

ఎల్లమ్మ ఆలయం వెనుకాల నిర్మించతలపెట్టిన కల్యాణ మండపం ప్రణాళిక రూపొందించి 22 నెలలు గడుస్తున్నా.. ఇంతవరకు ముందుకు సాగడంలేదు. దేవస్థానం వద్ద ఓ దాత ఇచ్చిన సుమారు 450 గజాల స్థలంలో అప్పట్లో కల్యాణ మండపం నిర్మించారు. ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరుకుంది. ఈ కల్యాణ మండపాన్ని కూల్చివేసి ప్రసాద్ పథకంలో కేంద్ర టూరిజం విభాగం నిధులను మంజూరు చేసింది. ఈ భవనం నిర్మించి ఇవ్వడానికి 2022 సెప్టెంబర్ నెలలో ముందుకు వచ్చింది. ఇప్పటికీ పలుమార్లు అధికారులు వస్తున్నారు. చూస్తున్నారే తప్ప పనులను మాత్రం ప్రారంభించడం లేదు. ఈ భవనం పూర్తయితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు.



రెవెన్యూ, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి తదితరులు

చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టండి

● డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్ రెడ్డి

తార్నాక, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్ రెడ్డి అన్నారు. బుధవారం రెవెన్యూ, జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్, ఇరిగేషన్ అధికారులతో డిప్యూటీ మేయర్ తార్నాకలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెరువులు, నాలాలపై అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం వల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు లోతట్టు ప్రాంతాల ప్రజలు వరద ముంపునకు గురికావల్సి వస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకుని సమగ్రంగా సర్వేలు చేపట్టి చెరువులను పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా నాలాలను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి, అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారేడ్‌పల్లి ఎమ్మార్వో భీమయ్య గౌడ్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీనివాస్ రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు

బౌద్ధనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్‌పీఎస్) 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం పార్శిగుట్ట ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగాయి. ఈ వేడుకల్లో వీహెచ్‌పీఎస్ జాతీయ కోర్‌కమిటీ చైర్మన్ ఎల్.గోపాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వికలాంగుల పింఛన్‌ను ఆరువేల రూపాయల వరకు పెంచేలా మరో పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రెండు వందల రూపాయల వికలాంగుల పింఛన్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడి పోరాట ఫలితంలో నేడు నాలుగువేల రూపాయలు వస్తున్నాయన్నాయని తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 26న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన వికలాంగుల గర్జనకు వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా వికలాంగుల పింఛన్ గురించి మాట్లాడకపోవటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోర్‌కమిటీ వైస్ చైర్మన్ అందా రాంబాబు, ఎంఎస్‌పీ నాయకులు మున్నూరు సూరి, టీవీ నర్సింహారావు, డప్పు మల్లికార్జున్ పాల్గొన్నారు.

గాంధీలో ఆమరణ దీక్ష చేస్తున్న బీసీ నాయకులు

● సంఘీభావం తెలిపిన ఆర్.కృష్ణయ్య



గాంధీలో దీక్ష చేస్తున్న బీసీ నాయకులకు సంఘీభావం తెలుపుతున్న ఆర్.కృష్ణయ్య

అడ్డగుట్ట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : బీసీలకు కులగణన చేపట్టాలని, స్థానిక ఎన్నికల్లో 42శాతం అవకాశం కల్పించాలని, డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గాంధీ ఆస్పత్రిలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బీసీ నాయకులను బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ పటేల్, బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కని సంజయ్ నేతలు గత నాలుగు రోజుల క్రితం ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న వీరిని మంగళవారం వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రిలో చేర్పించారన్నారు.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఎక్కువగా ముఖ్యమంత్రులుగా రెడ్లు పాలించారని బీసీలకు అవకాశం రానివ్వలేదన్నారు. గ్రామ సర్పంచ్‌లుగా కూడా తాము పనికిరామా అని ప్రశ్నించారు. గాంధీలో చికిత్స పొందుతున్న బీసీ నాయకుల ఆరోగ్యంపై గాంధీ వైద్యుల్ని అడిగి తెలుసుకున్నారు. సిద్దేశ్వర పటేల్ ఆరోగ్యం క్షీణిస్తుందని వైద్యులు చెబుతున్నారని ఏమైనా జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

పోస్టల్ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలి

● సోమేశ్వర్ రెడ్డి

అడ్డగుట్ట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ సేవలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, లాలాగూడ రైల్వే మిక్స్‌డ్ హైస్కూలు ప్రిన్సిపల్ సోమేశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం సికింద్రాబాద్‌పోస్టల్ కార్యాలయం సీనియర్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో లాలాగూడ రైల్వే మిక్స్‌డ్ హైస్కూలులో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం అవగాహన కార్యక్రమానికి ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పోస్టల్‌లో లైఫ్ ఇన్స్యూరెన్స్ సేవింగ్స్ బ్యాంక్, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్, వంటి ముఖ్యమైన పోస్టాఫీస్ సేవలపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. లాలాగూడ పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ పోస్టాఫీస్ అధికారి దండప్ప సాగర్ మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ ద్వారా ప్రమాద బీమా పాలసీలను అతి తక్కువ ప్రీమియంతో ఇంటి వద్దనే ఉండే పోస్ట్ మ్యాన్ ద్వారా పాలసీలు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో పోస్టాఫీస్ పబ్లిక్ రిప్రజెంటివ్ ఇన్‌స్పెక్టర్ చిన్న నర్సింహులు, రమేష్‌లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ ఆలయ గడప ముఖద్వార పూజలు

బోయిన్‌పల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ఒకటోవార్డులోని బాపూజీనగర్ ముత్యాలమ్మ దేవాలయం గడప ముఖద్వార పూజ బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో పాటు ఆలయ ప్రతినిధులు హాజరై నూతనంగా ఏర్పాటుచేసిన ముఖద్వారం గడపకు ప్రత్యేక పూజలు చేశారు. ముత్యాలమ్మ అమ్మవారు ఎంతో మహిమగల అమ్మవారని, ఎంతో మంది భక్తుల కోర్కెలు తీర్చిన అమ్మవారిగా నేటికీ భక్తులచే పూజలు అందుకుంటున్నారని జంపన ప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు దుర్గయ్య, రామారావు, శ్రీకాంత్, అజిత్, కొమురయ్య. లక్ష్మణ్, నాగేష్, ప్రేమ్ ముదిరాజ్, మల్లేష్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఎక్సైజ్)

నూతన కార్యవర్గం ఎంపిక

● తెలంగాణ అధ్యక్షుడిగా అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కిషన్

● ప్రధాన కార్యదర్శిగా సూపరింటెండెంట్ నవీన్‌కుమార్



ఆర్.కిషన్ అధ్యక్షుడు



నవీన్‌కుమార్ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28(ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా షెడ్యూల్డ్ ట్రైబల్ ఎంప్లాయీ అసోసియేషన్ (ఎక్సైజ్) కొత్త కార్యవర్గం బుధవారం ఎన్నికైంది. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అదేశాల మేరకు ఎక్సైజ్ శాఖలో పనిచేసే 336 మంది ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన కొత్త కార్యవర్గాన్ని అబ్కారీ భవన్‌లో ఎన్నుకున్నారు. అల్ ఇండియా ట్రైబల్ ఎంప్లాయీ అసోసియేషన్ ఎక్సైజ్‌శాఖ తెలంగాణ అధ్యక్షుడిగా రంగారెడ్డి ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్, ప్రధాన కార్యదర్శిగా మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ట్రెజరర్‌గా కే.శ్రీనివాస్, స్టేట్ కోర్డినేటర్‌గా డి. తిరుపతి ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులుగా డిప్యూటీ కమిషనర్ మెదక్ జె. హరి కిషన్ అడ్వైజరుగా జాయింట్ కమిషనర్ (డిస్టలరీస్) సురేష్ ఎన్నికయ్యారు. వీరితోపాటు 9 మంది ఉపాధ్యక్షులు, ఏడుగురు జాయింట్ సెక్రెటీరలు, ఆరుగురు ఆర్గనైజింగ్ కార్యదర్శులు, 16 మంది ఎగ్జిక్యూటి సభ్యులుగా ఎన్నికయ్యారు.



సీతాఫల్‌మండిలో కృష్ణుడి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న సికింద్రాబాద్ శాసనసభ్యులు పద్మారావుగౌడ్



శోభాయాత్రలో నరసింహస్వామి



శోభాయాత్ర ఊరేగింపులో సర్పంపై శివశంకరుడు

కోలాహలంగా శ్రీకృష్ణ జన్మాష్టమి



మారేడుపల్లిలో జరిగిన జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొతంత దీపిక



శోభాయాత్ర ఊరేగింపులో సర్పంపై శివశంకరుడు



బ్యాండ్ బాజా వాయిస్తున్న నృత్య కళాకారులు

బౌద్ధనగర్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండిలో త్రీస్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు కోలాహలంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ శ్రీకృష్ణుడి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆయన తిలకించారు. ఈసందర్భంగా త్రీస్టార్స్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను ఘనంగా సత్కారించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బొగ్గుల కృష్ణ, చెన్నయ్యగౌడ్, లక్ష్మణ్‌రావు, అశ్విన్, జీవీ కృష్ణ, చంద్రశేఖర్, బాలాజీ, నాయకులు సుంకు, రామచందర్ పాల్గొన్నారు.

మారేడుపల్లి : కంటోన్మెంట్ యాదవ సంఘం అధ్యక్షుడు సి.సంతోష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఓల్డ్ మారేడుపల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం రాత్రి జరిగిన జన్మాష్టమి వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీగణేష్, కార్పొరేటర్ కొంతం దీపిక పాల్గొన్నారు. శ్రీకృష్ణ విగ్రహానికి సి.సంతోష్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి వారు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బ్యాండ్ బాజాలు, కళాకారుల నృత్యాలు, భక్తుల సందడి నడుమ శ్రీకృష్ణ రథాన్ని మారేడుపల్లి ప్రధాన రోడ్లలో, పురవీధుల్లో ఊరేగించారు. ఊరేగింపు కార్యక్రమంలో భారీ ఎత్తున ఏర్పాటు చేసిన దేవతామూర్తుల ప్రతిమలు, భారీ విద్యుత్ సుస్వాగతం కమాన్లు, భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడుపల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తమకు మేలు చేసే కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో బేగంపేట డివిజన్‌కు చెందిన 28మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ల కింద మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆడపడుచు పెళ్లి ఆర్థికంగా ఎంతో భారమని అన్నారు. ఆ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఆర్థిక సహాయం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయాన్ని గుర్తుచేశారు. అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారం ప్రభుత్వ పాఠశాలలో హెల్తీ కిడ్స్ ప్రోగ్రాం

తిరుమలగిరి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలోని 43000 మంది యుక్తవయస్కులపై సానుకూల ప్రభావం చూపుతుందని నెస్లే ఇండియా కార్పొరేట్ అఫైర్స్ అండ్ సస్టైనబిలిటీ డైరెక్టర్ సంజయ్ ఖజూరియా అన్నారు. బుధవారం బొల్లారం రిసాలబజార్‌లోని నెస్లే కిడ్స్ హెల్త్ ప్రోగ్రాం 10వ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నెస్లే హెల్తీ కిడ్స్ హెల్తీ ప్రోగ్రాం విజయవంతంగా ఒక దశాబ్దాన్ని పూర్తిచేసుకోవడాన్ని ఒక వేడుకగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమం సానుకూల మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిలో కీలకమైన సమతుల్య ఆహారం శారీరక శ్రమ ప్రాముఖ్యతను ప్రదర్శిస్తుందని చెప్పారు.26 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 6లక్షల మంది కౌమారదశ పిల్లలతో పాటు 56వేల మంది తల్లిదండ్రులను తమ కార్యక్రమాలు చేరుకున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ వసీం అహ్మద్, సంస్థ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులు నిలదొక్కుకోడానికి ప్రత్యేక శిక్షణ

బోయిన్‌పల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు సామాన్యుల్లా ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి నిపిడ్‌తో పాటు వివిధ ప్రైవేట్ సంస్థలు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు జాతీయ మానసిక దివ్యాంగుల సాధికారత సంస్థ డైరెక్టర్ బి.వి.రామ్ కుమార్ తెలిపారు. సికింద్రాబాద్ బోయిన్‌పల్లి మనోవికాస్‌నగర్‌లోని నిపిడ్‌లో బుధవారం దివ్యాంగులకు ఉపాధి కల్పించాలన్న సదుద్దేశ్యంతో ఇప్పటికే అవకాశాలను కల్పిస్తున్న సంస్థలతో పాటు అవకాశాలు కల్పించాలనుకుంటున్న సంస్థలతో జాతీయ సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన రామ్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులపై సానుభూతి చూపకుండా వారికి మెరుగైన అవకాశాలను కల్పిస్తే సామాన్యులకు తీసిపోకుండా తమను తాము నిరూపించుకుంటారని అన్నారు. దివ్యాంగులకు ఉద్యోగావకాశాలను కల్పించేందుకు సంస్థలు ముందుకు రాకపోవడంతో నిరాశకు గురవుతున్నారన్నారు. అలాంటివారికి సంస్థలు వారధిగా నిలిచి, వారికి వివిధ రంగాల్లో అవకాశాలను కల్పించాలన్న సదుద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న 30 పేరుమోసిన సంస్థలకు చెందిన 240 మంది పాల్గొని దరఖాస్తు చేసుకున్న దివ్యాంగుల సామర్థ్యాన్ని పరీక్షించి ఉద్యోగావకాశాలను కల్పించాయని తెలిపారు. యూత్ ఫర్ హోటల్, అమేజాన్, ప్లిప్‌కార్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

వీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

తిరుమలగిరి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరిలోని స్వయంభు వీరభద్రస్వామి దేవాలయంలో బుధవారం పునర్‌నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నారాయణన్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలందరూ అష్టఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మురళీ ముదిరాజ్, వీరేశం, చుక్కారపు రమేష్, రాజేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న సీపీఐ శాసనసభ నేత కూనంనేని సాంబశివరావు

ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కితే.. ప్రజలు గుణపాఠం చెబుతారు

● విద్యుత్ అమర వీరులకు నివాళులర్పించిన వామపక్ష నేతలు

బర్కత్‌పుర, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కిన పాలకులకు ప్రజలు సరైన రీతిలో గుణపాఠం చెబుతున్నారని సీపీఐ శాసనసభ నేత కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. ఇందుకు నిదర్శనం గత ఎన్నికల్లో ఏపీలో చంద్రబాబునాయుడు, నేడు తెలంగాణలో కేసీఆర్ అని ఆయన అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పాలన చేస్తుందని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ఆనాటి పోలీసు కాల్పుల్లో మృతిచెందిన విద్యుత్ అమర వీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ఆనాటి చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే అందుకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ పార్టీలు నిరసన వ్యక్తం చేసినందుకు గుర్రాలతో తొక్కించి పోలీసులతో కాల్పులు జరిపించిందని ఆయన ఆరోపించారు. విద్యుత్ నిరసనకారులపై నిర్ధాక్షిణ్యంగా కాల్పులు జరుపగా ముగ్గురు అమరులయ్యారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ఇకనైనా పాలకులు విద్యుత్ సంస్కరణలను పక్కన పెట్టి విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని కాపాడుకోవాలన్న ఆయన, అందుకోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఐఎంఎల్ మాజీ ఎమ్మెల్యేలు పల్లా వెంకట్‌రెడ్డి, గుమ్మడి నర్సయ్య, పీవోడబ్ల్యూ జాతీయ అధ్యక్షురాలు సంధ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు నర్సింహా, సీపీఐ నగర కార్యదర్శి ఈటి నర్సింహా, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గోవర్ధన్, ఎంసీపీఐ నాయకులు అనిల్, వామపక్ష నేతలు పాల్గొన్నారు.

గణపతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

● ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణరెడ్డి



మండపాల కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి.లక్ష్మీనారాయణరెడ్డి

బోయిన్‌పల్లి, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేస్తున్న గణపతి మండపాల నిర్వాహకులు గణపతి పండుగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రజలంతా శాంతియుతంగా జరుపుకోవాలని బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ బి. లక్ష్మీనారాయణరెడ్డి పేర్కొన్నారు. గణపతి పండుగను పురస్కరించుకుని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు బుధవారం ఆయా ప్రాంతాలలోని మండప నిర్వాహకులతో బోయిన్‌పల్లి అశోక్‌గార్డెన్స్‌లో బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి సమావేశాన్ని ఏర్పాటుచేసి పలు సూచనలు, సలహాలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయిన్‌పల్లిలో జరిగే ఉత్సవాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఈ వేడుకలకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రత్యేక కెమెరాలతో పాటు మరికొన్ని ప్రత్యేక కెమెరాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. మహిళా భక్తులకు రక్షణగా షీ టీమ్‌లు పనిచేస్తాయన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను ప్రశాంతంగా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని, కేసులు తప్పవని హెచ్చరించారు. అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. తల్వార్, కత్తులు లాంటి వాటితో నృత్యాలు చేస్తూ భయభ్రాంతులకు గరిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండపాల కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించామన్నారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ శివశంకర్, డీఐ నాయక్‌తో పాటు మండపాల నిర్వాహకులు పీస్ కమిటీ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలపై అవగాహనలో కళాజాత బృందం

మట్టి విగ్రహాల అవగాహన కోసం కళాజాత ప్రదర్శన

రెజిమెంటల్‌బజార్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయాలని కాలుష్య నియంత్రణ మండలి సీనియర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం సికింద్రాబాద్‌లోని ఓ కాలేజ్‌లో తెలంగాణ కాలుష్య నియంత్రణమండలి ఆధ్వర్యంలో విభూతి బ్రదర్స్ కళాజాత బృందం మట్టి వినాయక విగ్రహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గణపతి నవరాత్రోవత్సాలలో ఇళ్లలో మరియు వీధుల్లో మట్టి వినాయకుల విగ్రహాలను ప్రోత్సహించడానికి విద్యార్థులు మండప నిర్వాహకులకు అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం విద్యార్థులకు క్విజ్ ప్రోగ్రాం నిర్వహించారు.



పద్యపఠన పోటీల్లో ప్రథమ బహుమతిని గెలుచుకున్న విద్యార్థిని కుమారి వర్షతో ఉపాధ్యాయులు

పద్యపఠన పోటీల్లో ప్రతిభ చాటిన కుమారి వర్ష

అల్వాల్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా బొల్లారం రాష్ట్రపతి నిలయంలో బుధవారం నిర్వహించిన పద్యపఠన పోటీల్లో తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని కుమారి వర్ష (9వ తరగతి)ప్రథమ బహుమతిని కైవసం చేసుకుందని పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ ఆర్.కృష్ణమూర్తి, శాస్త్రుల శ్రీనాథశర్మలు పేర్కొన్నారు. ఈ పోటీల్లో కార్పొరేట్, కాన్వెంట్ పాఠశాలల విద్యార్థులు వందకు మందికి పైగా పాల్గొన్నారు. వారిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని కుమారి వర్ష అద్భుత ప్రతిభ కనపర్చి ప్రథమ బహుమతి గెలుచుకోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

రైల్వే మజ్దూర్ యూనియన్‌లో చేరిన సంఘ్ నేతలు

● సంఘ్ యూనియన్‌కు షాక్

సికింద్రాబాద్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ వైస్ చైర్మన్ సంతోష్ బుధవారం దక్షిణ మధ్యరైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి రవీందర్ సమక్షంలో యూనియన్‌లో చేరారు. సికింద్రాబాద్ డివిజన్ పర్లి బ్రాంచ్‌లో ఎంప్లాయిస్ సంఘ్‌లో ఉన్న వైస్ చైర్మన్ సంతోష్, యాక్టివ్ సభ్యుడు సుధాకర్, లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శి అసిస్టెంట్ డివిజనల్ కార్యదర్శి రమేష్ కుమార్, శ్రీపతి, రైల్వే మజ్దూర్ యూనియన్‌లో చేరారు. ఎంప్లాయిస్ సంఘ్‌లో యూనియన్ నేతల వ్యవహార శైలీ నచ్చకపోవడంతో రైల్వే మజ్దూర్ యూనియన్ లో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ కోశాధికారి నర్సింహారెడ్డి, విజయ్ కుమార్, ఎలందర్‌లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పురుషోత్తం

అడ్డగుట్ట, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు శిక్షణ ద్వారా కల్పిస్తామని టెక్ మహీంద్ర (అప్పా) ఫౌండేషన్ సమన్వయకర్త పురుషోత్తం తెలిపారు. బుధవారం తుకారాంగేట్ చౌరస్తాలో అప్పా టెక్ మహీంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకులకు తమ సంస్థ ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు సంస్థ కృషి చేస్తుందన్నారు. నిరుద్యోగులకు మెడికల్ కోడింగ్‌లో శిక్షణతో పాటు ఉపాధి కూడా కల్పిస్తామన్నారు. నాలుగు నెలలపాటు ఇచ్చే శిక్షణలో 20-28 ఏళ్ల వయస్సు గల యువతీ యువకులు అర్హులని తెలిపారు. మెడికల్ టర్మినాలజీ హ్యూమన్ అనాటమీ, ఫిజియాలజీ, ఆర్‌సీఎం బేసిక్ బిల్లింగ్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో యాభై మంది యువతీ యువకులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని, వీరికి శిక్షణ ఇచ్చి తమ సంస్థ ద్వారా ఉపాధి కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆదర్శ్ కుమార్, ప్రీతి, శివ, దుర్గలు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 27మంది పట్టివేత

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంగళవారం రాత్రి వాహనాల తనిఖీలో భాగంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 27మంది పట్టుబడ్డారు. నాంపల్లిలోని అత్యున్నత న్యాయస్థానంలో బుధవారం హాజరుపరచగా 21మందికి జరిమాన విధిస్తూ 6గురికి జరిమానతో పాటు జైలు శిక్ష న్యాయమూర్తి విధించారు.

మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం



మామిళ్ల రమణ

రాంగోపాల్‌పేట్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం అయిన ఘటన మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన మామిళ్ల రమణ (40)కు మతిస్థిమితం సరిగ్గా లేదు. బుధవారం 8.30గం.ల సమయంలో చేర్యాల నుంచి హైదరాబాద్‌కు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి సికింద్రాబాద్ ప్యాట్నీ వద్ద గల స్విమ్మింగ్‌పూల్ బస్టాప్ వద్ద ఎర్రగడ్డలోని మానసిక ఆస్పత్రికి వైద్యం నిమిత్తం వెళదామని బస్సు ఎక్కగా ఆమెతో వచ్చిన వారు బస్సు ఎక్కలేకపోవడంతో ఆమె ఎక్కడ దిగిందో తెలియలేదు. దీనితో ఆ మార్గం అంతా వెతికి ఆమె బంధువు కిషోర్ మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు మిస్సింగ్ కేసుగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మామిళ్ల రమణను ఎవరైనా, ఎక్కడైనా చూస్తే మహంకాళి పోలీస్‌స్టేషన్‌లో కానీ 8712661253 నెంబర్‌పై కానీ సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ పరశురామ్ ప్రజల్ని కోరారు.



సెల్‌ఫోన్ దొంగల్ని అదుపులోకి తీసుకున్న ఆర్పీఎఫ్ శక్తి టీం బృందం

రైలులో సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి) : రైళ్లలో సెల్‌ఫోన్‌లను చోరీ చేస్తున్న ఇద్దరు నిందితులను ఆర్పీఎఫ్ శక్తి టీం మహిళా కానిస్టేబుళ్లు అదుపులోకి తీసుకున్నారు. బేగంపేట ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ నసీమా తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడ - వరంగల్ రైల్వే స్టేషన్‌ల మధ్య నడిచే జీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో బుధవారం తెల్లవారుఝామున ఎస్6లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తుల్ని సికింద్రాబాద్ డివిజన్ ఆర్పీఎఫ్ శక్తి మహిళా కానిస్టేబుళ్లు ప్రియాంక చౌదరి, రాధలు అదుపులోకి తీసుకుని విచారించారు. పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో ఆర్పీఎఫ్ శక్తి బృందానికి అనుమానం వచ్చి వీరి వద్ద నుంచి తనిఖీలు చేయగా ఖరీదైన ఒక సెల్‌ఫోన్ దొరకడంతో ఇద్దరినీ ఖాజీపేట్ జీఆర్పీ పోలీసులకు అప్పగించారు. రైళ్లలో చోరీలకు పాల్పడితే రైల్వే యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.